# ప్రజల మాట ప్రగతి బాట

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

## సమస్యల పరిష్కారానికి కృషి



తనను కలిసిన ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్,అక్టోబర్30: ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని ప్రభుత్వవిప్,ఉమ్మడిరంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్‌రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ కాలనీలు,బస్తీలకు చెందిన ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, సంక్షేమసంఘాల ప్రతినిధులు సోమవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఆయన ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన



ఓటు హక్కు వినియోగంపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న జిల్లా స్వీప్ అధికారి లత

దుండిగల్,అక్టోబర్30: ఓటు హక్కును పొందిన ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్వీప్(సిస్టామాటిక్ ఓటర్స్ ఎడ్యూకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) అవగాహణ అధికారి (ఏపీఎం) లత అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, గాగిల్లాపూర్‌లోని వార్డు కార్యాలయం, పోస్టాఫీసు, గాగిల్లాపూర్ క్రాస్‌రోడ్స్, గాగిల్లాపూర్ తండాలల్లో ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రధానంగా 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరు ఓటరుగా తమపేరును నమోదు చేసుకోవాలన్నారు. అదే విధంగా ఓటు హక్కు పొందిన ప్రతిఒక్కరు దానిని వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఆయా ప్రాంతాలలోని మహిళలు, ఓటర్లచే ఓటుహక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా స్వీప్ డీపీఎం సురేశ్, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరావు, గండిమైసమ్మ-దుండిగల్ మండలం తాసీల్దార్ సుచరిత పాల్గొన్నారు.

IN THE HIGH COURT OF JUDICATURE FOR THE STATE OF TELANGANA : AT HYDERABAD
I.A No. 1 OF 2023
IN
C.R.P. No. 168 of 2020

Between:
1. K. Chandra Sekhara Rao, S/o. Bapaiah (Died per LRs)
2. K. Sarath Babu, S/o. late K. Chandrasekhar Rao, Aged about 64 years,
3. K. Venkata Kishore Babu, S/o. late K. Chandrasekhar Rao, Aged about 61 years,
All R/o. 16-2-SR/G1-5D, Srila Park Pride, Metro Water Works Road, Hydernagar, Hyderabad-500049, Ranga Reddy District.
...Petitioners

And
1. G. Suryanarayana Raju, S/o. Somaraju, R/o. I. Bheemavaram (V), West Godavari District, Andhra Pradesh.
2. K.S.N. Raju, S/o. late K.S.N. Raju, R/o. Bheemavaram (V), West Godavari District, Andhra Pradesh.
3. Kothapalli Krishnas Murthy, S/o. K. Satyanarayana, age not known, R/o. 31-4-14, Andhra Bank Street, Vijayawada, Krishna District, Andhra Pradesh.
4. Smt. Tatineni Annapurna, W/o. late Prakash Rao, age not known, R/o. Suryaraopet, Vijayawada, Krishna District, AndhraPradesh.
5. Tatineni Venkata Subba Rao, S/o. Rangaiah, R/o Kapileswarapuram, Pamidimukkala Mandal, Via Vyuru, Krishna District, Andhra Pradesh.
6. Smt. U.K. Durgamma, W/o. late Suryaprakash Rao, R/o. 6-5-240/5, Sharadadevi Street, Premnagar, Hyderabad, Telangana.
7. Smt. Sreeram Jayadevi, W/o. Sree Rama Rao, R/o. Plot No.4, Laxminagar, Hyderabad, Telangana.
8. Ramayanam Chinna Gurumurthy, S/o. Chinnaiah, R/o. H.No.7-1-388/P/42, Laxminagar, Saifabad, Hyderabad, Telangana.
9. Smt. Atluri Annapurna, W/o. Sesha Rao, R/o. Plot No. E-106, Maruthinagar, Hyderabad, Telangana.
10. Smt. Avimeni Nirmla Rani, W/o. Ramanjaneya Chowdhary, R/o. Plot No. E-106, Maruthinagar, Hyderabad, Telangana.
11. Atluri Venkateshwara Rao, S/o. Venkata Kotaiah, R/o. D.No.67-8-21, Nellorivari Veedi, Patamata, Vijayawada, Andhra Pradesh.
12. A. Srinivas Rao, S/o. Venkata Kotaiah, C/o. P.C. Purnachander Rao, R/o. Plot No.10, Venugopalnagar, Guntur District, Andhra Pradesh.
13. Smt. Paruchuri Rani Prameela, W/o. Ramalingeshwara Rao, R/o. Majoru Village, Pamidimukkala Mandal, Via Vyuru, Krishna District, Andhra Pradesh.
14. Bodepudi Veerabhadra Rao, S/o. Koteshwara Rao, Andhra Bank Street, Gandhinagar, Vijayawada, Krishna District, Andhra Pradesh.
15. M. Kamala Devi, W/o. Balaiah, age not known, R/o. 8-3-231/A/1/87, Sri Krishna Nagar, Yousufguda, Hyderabad, Telangana -500 045.
16.Vasireddy Harsha Latha, W/o. Srinivas Rao, age not known, R/o. H.No.8-3-231/A/1/87, Ground Floor, Sri Krishna Nagar, Yousufguda, Hyderabad-500 045
...Respondents

Take notice that the above named petitioners filed the above Civil Revision Petition questioning the orders of the Revenue Divisional Officer, East Division, Rangareddy District, Now Malkajgiri Division, Medchal - Malkajgiri District, in File No. J/718/1994, dt.16.09.1994 and also the orders of the Joint Collector, Medchal - Malkajgiri District, in File No. F1/1188/2006, dt.09-09-2019(Old file No.F1/4750/2001, dt.29-06-2004). The Hon'ble High Court vide orders dt.30.10.2023, IA 1 of 2023 in C.R.P. No. 168 of 2020 permitted the petitioners to serve the notices on you by way of paper publication and posted the said Civil Revision Petition on 14.11.2023. Hence, you are hereby requested to appear before the Hon'ble High Court either in person or through your counsel, failing which the matter will be decided on merits.

Sd/- T. RAJENDRA PRASAD, Advocate
High Court of Judicature at Hyderabad
271/2RT,H.No: 545, Vijayanagar Colony, Hyderabad-500057.

# యువత చూపు బీఆర్ఎస్ వైపు

- ఎమ్మెల్యే వివేకానంద్
- సంజయ్‌గాంధీనగర్, సోనియాగాంధీనగర్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిక



పార్టీలో చేరిన సంజయ్‌గాంధీనగర్, సోనియాగాంధీనగర్ వాసులతో ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, అక్టోబర్30: యువతతో పాటు అన్నివర్గాల ప్రజలూ అభివృద్ధిని కొనసాగించే బీఆర్ఎస్ వైపే నిలుస్తున్నారని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. సూరారం డివిజన్ పరిధి సోనియాగాంధీనగర్, సంజయ్‌గాంధీనగర్-2 కు చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన యువత పార్టీలో చేరారు. చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశానికి భారీగా తరళివచ్చారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మూడోసారి గెలుపుకోసం యువత ఉత్సాహంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ సంక్షేమం, మ్యానిఫెస్టోను యువకులు ఇంటింటా ప్రచారం సాగించాలని సూచించారు. సోనియాగాంధీనగర్‌కు చెందిన అసీఫ్, ఇమ్రాన్, అస్రాఫ్, సాదిక్, సోనుతోపాటు మరో వందమంది పార్టీలో చేరారు.

**● మహిళల చేరికతో మరింత బలోపేతం**

మహిళలు బీఆర్ఎస్‌కు అండగా నిలుస్తూ పార్టీలో చేరడం సంతోషకరమని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన యువకులతోపాటు పలువురు మహిళలకు ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అమలయ్యే ప్రతి పథకంలోనూ మహిళలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. మ్యానిఫెస్టోలోని అంశాలు ప్రతి ఆడబిడ్డా తెలుసుకునేలా వివరించాలన్నారు. ఉమారాణి, షేక్‌సుల్తానా, ముంతాజ్, స్వరూప, మల్లమ్మ, గీత, కుమారి తదితరులు చేరినవారిలో ఉన్నారు. వీరితో పాటు అరవింద్, హరిప్రసాద్, మహేష్, విజయ్ సహ వందకుపైగా యువకులు పార్టీలో చేరారు.

**● బీఆర్ఎస్‌కే ఓటువేస్తాం.. వివేకానంద్‌ను గెలింపించుకుంటాం ..**

పేదలతోపాటు అన్నివర్గాల ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్న బీఆర్ఎస్ కారుగుర్తుకే తమ ఓటని స్థానికులు మద్దతు పలుకుతున్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ ఇందిరాగాంధీనగర్, సౌభాగ్యనగర్‌లో సోమవారం కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్, డివిజన్ ఇంఛార్జి అజేష్‌నాయర్ నేతృత్వంలో సోమవారంప్రచారం చేపట్టారు. ఇంటింటా తిరుగుతూ స్థానికులను ఓట్లుఅడగ్గా బీర్ఎస్‌కే తమ ఓటు అని స్పందించారు. ఎమ్మెల్యే వివేకానంద్ సూచనతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు వివరిస్తున్నట్టు కార్పొరేటర్ తెలిపారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అమలౌతున్న పథకాలు, భవిష్యత్‌లో చేపట్టే మ్యానిఫెస్టోలోని అంశాలను స్థానికులకు వివరించారు. నిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే వివేకానంద్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని తెలియజేసి మూడోసారి ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళా నేతలు పాల్గొన్నారు.

**● జగద్గిరిగుట్టలో కార్పొరేటర్ జగన్ ప్రచారం**

జగద్గిరిగుట్ట డివిజన్‌లో సోమవారం కార్పొరేటర్ జగన్ , బీఆర్ఎస్‌నేతలు ప్రచారం చేపట్టారు. అంజయ్యనగర్‌లో సమావేశమై మ్యానిఫెస్టో ప్రతులను పంచారు. అనంతరం ఇంటింటా తిరిగి కారుగుర్తుకే ఓటేయడం ద్వారా మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేగా వివేకానందగౌడ్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని అభ్యర్థించారు. రెండు సార్లు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటేస్తే భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని వివరించారు. మారయ్య, అశోక్,వెంకట్‌రెడ్డి , స్థానికనేతలు పాల్గొన్నారు.



రంగారెడ్డినగర్ డివిజన్ ప్రచారంలో కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ నేతలు



జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్యనగర్ ప్రచారంలో కార్పొరేటర్ జగన్, నేతలు

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

జీడిమెట్ల, అక్టోబర్ 30: కుత్బుల్లాపూర్ డివిజన్ ద్వారాకనగర్ కాలనీలో మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీష్ ఆధ్వర్యంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు బేతి శ్రీనాథ్ 500 మంది కార్యకర్తలతో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, బీఆర్ఎస్ నాయకులు కిషోర్ చారి, సత్తిరెడ్డి, నార్లకంటి బాలయ్య, అంజనేయులు, సాయికిరణ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ను గజమాలతో సన్మానిస్తున్న కాలనీ వాసులు

జీడిమెట్ల, అక్టోబర్ 30: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. సోమవారం జీడిమెట్ల డివిజన్ పరిధి ఎంఎన్‌రెడ్డినగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ అత్మీయ సభకు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు కూడా తెలంగాణ వైపు చూస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, నాయకులు శంకర్, భరత్, రాము, శ్రావణ్ రెడ్డి, ఎన్ఎల్ మోహన్, శ్రీనివాస్ యాదవ్, యాదగిరి, మదన్ మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లింగాధర్, కాలనీ వాసులు, సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.